నిబద్ధతతో పనిచేయాలి

రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి స్నేహజ

సిటీబ్యూరో, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రీజినల్ పాస్‌పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర ఎంతో విశిష్టమైనదని కొనియాడారు. జాతిపిత మహాత్మాగాంధీ, లాలాలజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాశ్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, గోపాల కృష్ణ గోఖలే లాంటి ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తు చేశారు. స్వేచ్ఛ, ఐక్యతను పెంపొందించేలా అందరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు.

ఆలయ ప్రారంభోత్సవానికి కేటీఆర్‌కు ఆహ్వానం

బోడుప్పల్, ఆగస్టు15: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి సాయి భవానీనగర్ కాలనీలో ఈ నెల 18న స్పటికలింగేశ్వర, సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి హాజరుకావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఆలయ ప్రతినిధులు, పార్టీ నాయకులు గురువారం కలసి ఆహ్వానించారు. పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, ఆలయ వ్యవస్థాపకుడు జడిగరమేశ్, ప్రసాద్, మహేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, ఉప్పరి విజయ్ తదితరులు ఉన్నారు.

ఆర్టీఏ కార్యాలయంలో ..

సిటీబ్యూరో, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ) : ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హోంగార్డులందరికీ గోల్డ్ మెడల్స్‌ను జేటీసీ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు పురుషోత్తం, వెంకటేశ్వర్లు, ఎంవీఐలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందనం చేస్తున్న వైస్ ప్రెసిడెంట్ చిరంజీవులు, ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ టుడే ఎడిటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీవీటీ జీఎం సురేందర్‌రావు, సర్క్యులేషన్ జీఎం రాంరెడ్డి, హెచ్‌ఆర్ మేనేజర్ మధు తదితరులు

తిరంగా.. మురవంగ

నగరంలో 78వ స్వాతంత్ర్య సంబురాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నగరమంతా జాతీయ సమైక్యత ఉట్టిపడింది. సమరయోధుల పోరాట ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని పలువురు కొనియాడారు. త్యాగధనుల సేవలను స్మరించుకున్నారు. ఆయా చోట్ల సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

అడ్డగుట్టలో తిరంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2200 ఫీట్ల భారీ జాతీయ జెండాతో తీసిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

నిమ్స్ దవాఖానలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

చిలకలగూడలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బేగంపేట్ డివిజన్‌లోని రామానంద తీర్థ మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పాల్గొని జెండాను ఎగురవేశారు.

రహ్మత్‌నగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో జెండాకు వందం చేస్తున్న సంస్థ చైర్మన్ నందమూరి బాలకృష్ణ.

చంచల్‌గూడలోని జైళ్ల శాఖ సీకా పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా

జాతీయ గణాంక కార్యాలయం రీజనల్ ఆఫీస్‌లో రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సతీశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ డైరెక్టర్ శవ పార్వతి రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు, బర్కత్ ఆలి, రావికంటి జయరాం పాల్గొన్నారు.

బేగంబజార్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సినీ నటుడు బ్రహ్మానందం, లడ్డుయాదవ్

రంగారెడ్డి జిల్లా మణికొండ రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన డీటీవో చంద్రశేఖర్ గౌడ్, ఏఓ హేమంత్, పద్మ ఉన్నారు.

ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఎండీ అశోక్‌రెడ్డి, ఈఎన్సీ రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్‌కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ స్వామి

పోలీస్ సీసీ సెంటర్‌లో జాతీయ పతాకానికి జేసీపీ గజరావు భూపాల్ వందనం

ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న డీసీపీ రాహుల్ హెగ్డే

రాచకొండ కమిషనరేట్‌లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సీపీ సుధీర్‌బాబు

సైబరాబాద్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి

భీమా హెరిటేజ్ ఆభరణాల ప్రదర్శన

ఖైరతాబాద్, ఆగస్టు 15 : సోమాజిగూడలోని భీమా జువెల్స్‌లో ఏర్పాటు చేసిన హెరిటేజ్ ఆభరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం, జువెల్స్ స్థాపించి వంద సంవత్సరాల్లోకి అడుగుపెట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను వినియోగదారులతోనే ప్రారంభింప చేశారు. అనంతరం వారిని సత్కరించారు.

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ భూలక్ష్మి మెమోరియల్ డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి ఇప్పటి వరకు 51సార్లు రక్తదానం చేయగా గురువారం హీరో చిరంజీవి ఆయనను కలిసి అభినందించారు. మహేంద్ర కుమార్‌రెడ్డి 25 ఏళ్లుగా రక్తదాన శిబిరాలను నిర్వహించి యువతలో ఉన్న అపోహలను తొలగిస్తున్నారన్నారు.

ప్రజలకు ఉచిత కానుకగా అంబులెన్స్

మల్కాజిగిరి, ఆగస్టు 15: మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు ఉచిత కానుకగా అంబులెన్స్‌ను అందజేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో ప్రజల కోసం ఉచిత కానుకగా దుండిగల్‌లోని అరుంధతి హాస్పిటల్‌కు చికిత్సలకు తీసుకుని వెళ్లడానికి అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ పేరు మీద దుండిగల్‌లో 'అరుంధతి హాస్పిటల్' లో ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నామని అన్నారు. గుండె ఆపరేషన్‌లతో పాటు అన్ని ఆపరేషన్‌లు ఉచితంగా చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, సునీతరాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, మల్కాజిగిరి జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, మురుగేశ్, హన్మంతరావు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.